ప్రజాశక్తి

బుధవారం 24 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

61 ప్రభుత్వ పాఠశాలల్లో

100 శాతం ఉత్తీర్ణత

పదో తరగతి ఫలితాలలో బాపట్ల జిల్లాకు 14వ స్థానం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పదోతరగతి ఫలితాల్లో జిల్లాలో 19 జిల్లాపరిషత్ పాఠశాలలు, రెండు గురుకుల పాఠశాలలు, ఒక గిరిజన గురుకుల పాఠశాల, 37 ప్రయివేట్ పాఠశాలలు, 3 ఎయిడెడ్ పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. వెదుళ్లపల్లిలోని బధిరుల ఆశ్రమ పాఠశాల నుంచి 10వ తరగతి పరీక్షలకు హాజరయిన 25 మంది ఉత్తీర్ణులయ్యారు. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో బాపట్ల జిల్లా 14వ స్థానంలో నిలిచింది. జిల్లా నుంచి 16,718 మంది పరీక్షలు రాశారు. ఇందులో 14,743 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 8,497 మంది పరీక్షలు రాయగా 7,335 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 8,221 మంది పరీక్షలు రాయగా ఇందులో 7,408 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో బాలురు 86.32 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 90.1 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా జిల్లా 88.19 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 14వ స్థానంలో నిలిచింది. బాపట్ల శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ రిహాన్ హఫీజ్ 595 మార్కులతో జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచారు.

ఓటు రేటెంత.?

- ప్రధాన పార్టీల అభ్యర్థుల తర్జనభర్జనలు
- పశ్చిమాన రూ.1000 నుంచి రూ.1500 ఇచ్చే యోచన
- తూర్పు నియోజకవర్గాల్లో ఓటుకు రూ.2 వేలు తప్పదనే చర్చ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నామినేషన్ల ఘట్టం చివరిదశకు వస్తోంది. అభ్యర్థులు నామినేషన్లు వేస్తున్నారు. కొందరు బుధవారం నాడు వేయనున్నారు. ఇప్పటికే నామినేషన్లు వేసిన అభ్యర్థులు మళ్లీ ప్రచారం లోకి వెళ్లారు. ఇవన్నీ రొటీన్‌గా సాగుతున్నాయి. ఇప్పుడు అభ్యర్థుల్లో కొత్త చర్చ మొదలైంది. ఓటుకు ఎంత ఇవ్వాలి? మనం ఎంత ఇవ్వాలి? ఎదుటివారు ఎంత ఇస్తారు? ఎంత మొత్తంతో ప్రారంభించాలనే చర్చలు మొదలయ్యాయి. వాటిని సమకూర్చుకునే పనుల్లో అభ్యర్థులున్నారు. రెండు పార్టీల నడుమ ఉన్న కొద్దిమంది సన్నిహితులు కూడా ఈ చర్చల్లో ఉన్నారు. రాజకీయంగా తీవ్రమైన వైరుధ్యం లేని అభ్యర్థుల మధ్య అవగాహనలు కూడా కుదురుతాయి. గతంలోనూ ఇలాంటివి జరిగాయి. ఇంత ఇవ్వాలనే ఆలోచనకు వచ్చాక పంపిణీలు మొదలుపెడతారు. ఇప్పుడూ ఇదేతరహాలో చర్చలు మొదలయ్యాయి. ఇప్పటివరకూ పెట్టిన ఖర్చు ఒకెత్తయితే ఓటర్లకు పంపిణీనే కీలకఘట్టంగా అభ్యర్థులు భావిస్తున్నారు. కొన్ని ఖర్చులు ఇప్పుడు తగ్గించుకుంటున్నారు. ఆఖరులో చేతులెస్తేనే నష్టపోతామనే భయం కొందరిని వెంటాడుతోంది. అందుకు తగినట్లుగా ముందుగానే నిల్వ చేసుకోవడం కూడా కీలక ఎజెండాగా మారింది. కొందరు డబ్బులు కుమ్మరిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. వైసిపి అభ్యర్థులపైనే ఈ చర్చ నడుస్తోంది. ఇప్పటికే నేతలకు ప్యాకేజీలు, గ్రామాల్లో ▶ 2లో

ఎస్‌ఐ అత్యుత్సాహం

- టిడిపి నేత పట్ల దురుసు ప్రవర్తన
- షోకాజ్ నోటీసు ఇచ్చిన ఎస్‌పి

7లో ▶

మాట్లాడుతున్న షర్మిల

టిడిపికి వేసినా..వైసిపికి వేసినా..

ఆ ఓట్లన్నీ బిజెపి ఖాతాలోకే..

7లో ▶

నామినేషన్ల సందడి..

నామినేషన్ వేస్తున్న బాపట్ల టిడిపి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

నామినేషన్ వేస్తున్న వైసిపి పర్చూరు అభ్యర్థి యడం బాలాజీ

- ఒంగోలు పార్లమెంట్ స్థానానికి 8 దాఖలు..
- అసెంబ్లీలకు 40 నామినేషన్లు..
- బాపట్ల పార్లమెంటుకు 4 దాఖలు

7లో ▶

నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి

నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ బాపట్ల ఎంపీ అభ్యర్థి జెడి శీలం

ఓటు రేటెంత.?

(మొదటిపేజీ తరువాయి)

రోజువారీ ఖర్చులకు ఇచ్చేశారు. నామినేషన్ల రోజున కొందరు భారీగానే ఖర్చుపెట్టారు. వాహనాలు పంపారు. మద్యం అందించారు. భోజనాలు ఏర్పాటు చేశారు. సీనియర్ నేతలందరూ ఇదే పంథాను ఎంచుకున్నారు. నామినేషన్లకే కొందరికి కోటి నుంచి రెండు కోట్లు ఖర్చయినట్లు సమాచారం. డబ్బు, మద్యం యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. ఎన్నికల నిఘా వ్యవస్థలూ నిద్రపోతున్నాయి. తనిఖీల పేరుతో రహదారుల్లో సామాన్యులను ఆపి ఇబ్బందులు పెడుతున్నారు. కొందరు గెలుపు కోసం డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెడుతున్నారనే చర్చ సాగుతోంది. ఇక ఆఖరు ఘట్టంలో ఓటర్లకు ఎంత ఇవ్వాలన్నదే తేల్చుకోలేకపోతున్నారు. పశ్చిమాన పోటీచేస్తున్న అభ్యర్థులు మాత్రం రూ.1000 నుంచీ రూ.1500 ఇచ్చే యోచనలో ఉన్నారు. ముందు ఇచ్చేవాళ్లను బట్టి తర్వాత అభ్యర్థి కూడా అదే మొత్తంలో ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారు. తూర్పుప్రాంత నియోజకవర్గాల్లో కనీసం రూ.2 వేలు తగ్గకుండా ఇస్తారనే చర్చ ఉంది. గత ఎన్నికల్లోనూ తూర్పు ప్రకాశం నియోజకవర్గాల్లో ఓటర్లకు రూ.2 వేలు ఇచ్చారు. ఇప్పుడు కొన్ని నియోజకవర్గాల్లో ఓటుకు రూ.2 వేలకు పైగానే ఇస్తారనే చర్చలు మొదలుపెట్టారు. గెలుపుపై నమ్మకం లేని అభ్యర్థులు, గట్టిపోటీ ఉందనే అంచనాల్లో ఉన్న నియోజకవర్గాల్లో ఎక్కువగా ఇవ్వాలనే ఆలోచనలో అభ్యర్థులున్నారు. ఈ తరహా ఆలోచనలు కూడా వైసిపి అభ్యర్థులపైనే వినిపిస్తున్నాయి. ఒంగోలులో ఎంతనే దానిపైనే ఉత్కంఠ చర్చ సాగుతోంది. అన్ని నియోజకవర్గాల కన్నా ఇక్కడే పోటీ కీలకంగా మారింది. హెూరాహెూరీ నెలకొంది. ఎవరికి వారే ధీమాల్లో ఉన్నారు. అంతిమంగా డబ్బు ఇక్కడ కీలకపాత్ర పోషిస్తుందనే ప్రచారం సాగుతోంది. పట్టణాల్లో ఎక్కువ పేదలు ఉన్నందున డబ్బు ప్రభావం కూడా ఎక్కువగానే ఉంటుందని అంచనాలు వేస్తున్నారు. ఇక్కడ గెలుపు కోసం డబ్బు కూడా ప్రధాన పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. మంత్రులు పోటీచేసే స్థానాలు రెండు రిజర్వుడుగా ఉన్నందున అక్కడ ఎంత పంపిణీ చేస్తారనేదీ చూడాలి. ఇప్పటికే ఎన్ని ఓట్లు కొనాలి? ఎంత కావాల్సి ఉంటుందనే దానిపై అంచనాలకు వచ్చారు. ఆ స్థాయిలో నగదును కూడా సిద్ధం చేసుకుంటున్నారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న అభ్యర్థులకు మాత్రం ఎంపీ అభ్యర్థులే భరించాల్సి ఉంది. ఏదేమైనా అభివృద్ధి, సంక్షేమం పేరుతో పెద్దఎత్తున ప్రచారాలు చేసినా ఎన్నికల్లో ఓటుకోసం నోటు పెట్టడం అనివార్యమైంది. ఎందుకంటే గెలుపుపై నమ్మకం లేక అన్నదే వాస్తవం..

జగన్మోహన్‌రెడ్డితోనే మాదిగల సంక్షేమం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాట్లాడుతున్న బ్రహ్మయ్య మాదిగ

జగన్మోహన్‌రెడ్డితోనే మాదిగల సంక్షేమం సాధ్యమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కో-కన్వీనర్ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. మంగళవారం యర్రగొండపాలెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మాదిగలకు జరిగింది ఏమీ లేదన్నారు. యేర్రగొండపాలెం నుంచి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ పీటర్ మాదిగ, ఎన్ జయరాజ్, త్రిపురా మాదిగ, నాగరాజు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో 30 కుటుంబాల చేరిక

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం పట్టణం కందులాపురం గ్రామంలోని పూసల బజార్‌లో టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో సోమవారం రాత్రి ఒంగోలు పార్లమెంటు నాయకులు కేతం శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నలుగురు వార్డు మెంబర్లతో సహా 30 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా టిడిపి కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో కందులాపురం పంచాయతీలో అశోక్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు.

35 కుటుంబాలు టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టీడీపీలో చేరుతున్న కార్యకర్తలు

పెద్దదోర్నాల మండలంలోని పెద్ద బొమ్మలా పురం గ్రామానికి చెందిన 20 వైసీపీ కుటుంబాలు, ఎగువ చెర్లోపల్లి గ్రామానికి చెందిన 15 వైసీపీ కుటుంబాలు మంగళవారం యర్రగొండ పాలెంలోని టీడీపీ కార్యాలయంలో టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ మన్నె రవీంద్రల సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు టిడిపిలో చేరిన వారికి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు వేశారు. టిడిపిలో తగిన గౌరవం కల్పిస్తామని ఎరిక్షన్‌బాబు తెలిపారు. జరుగనున్న ఎన్నికల్లో యర్రగొండపాలెం నియోజకవర్గంలో టిడిపి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ దోర్నాల మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు అంబటి వీరారెడ్డి, కొత్త భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో గిద్దలూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన 100 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఉయ్యాలవాడ నుంచి 20 కుటుంబాలు చేరిక

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన 5వ వార్డు మెంబర్ ఉడుముల ప్రవీణ్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

జేపీ చెరువు నుంచి 20 కుటుంబాలు

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో రాచర్ల మండలం, జేపీ చెరువు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి పార్టీలో చేరిన వారితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టీడీపీ విజయానికి కషి చేయాలని మే13న జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని అశోక్‌రెడ్డి కోరారు.

గిద్దలూరులో రెండు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా గిద్దలూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఇద్దరు నామినేషన్ దాఖలు చేసినట్లు ఆర్ఓ డి నాగజ్యోతి తెలిపారు. వైసీపీ అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి రెండో సెట్, ఇండిపెండెంట్ అభ్యర్థి తామిడాల కోటేశ్వరరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎం కొండయ్య

గెలిపించండి అభివృద్ధి చేస్తా: ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు ప్రజా సేవకుడని టిడిపి చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. మండలంలోని ఈపురిపాలెం ఇస్మాయిల్ పేటలో క్రైస్తవులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టిడిపికి మద్దతు ఇచ్చి ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. ప్రజల భవిష్యత్తు అవసరాలను గుర్తించి వారిని అభివృద్ధి చేసే విజినరీ ఉన్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి టిడిపిని గెలిపించుకోవాలని అన్నారు. పార్టీ మేనిఫెస్టోను ప్రజలు విశ్వసిస్తున్నారని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేసేందుకు తనను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుద్దంటి చంద్రమౌళి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గురుకుల బాలికల కళాశాలలో ప్రవేశానికి కౌన్సెలింగ్

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల మండలం, రాచర్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల 2024-25 విద్యా సంవత్సరం ఆరో తరగతి ప్రవేశం కోసం గత మార్చి 20న జరిగిన ప్రవేశ పరీక్షలో పాసైన విద్యార్థులకు ఏప్రిల్ 26వ తేదీ ఉదయం పది గంటలకు ప్రకాశం జిల్లా సింగరాయకొండ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో కౌన్సెలింగ్ జరుగుతున్నట్లు రాచర్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వి విజయ సంజీవి తెలిపారు. ఈ కౌన్సెలింగ్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకొని తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

తాటిపర్తి చంద్రశేఖర్ తరపున.. నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసీపీ యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తరపున జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్ మంగళవారం ఒక సెట్టు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి డాక్టర్ పి శ్రీలేఖకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు జడ్పిటిసి వాగ్యా నాయక్, జడ్పి కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, నాయకులు నర్రెడ్డి వెంకటరెడ్డి, కందుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల:

స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం ప్రపంచ పుస్తక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠకులు మాట్లాడుతూ అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండడం సంతోషకరమని అన్నారు. ఈ పుస్తక ప్రదర్శన కార్యక్రమం గ్రంథపాల కుడు డివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

CHANGE OF SURNAME

I, **YATAM SRINIVASA RAO, S/o. Kotaiah** residing at D.No: 5-105/1, NGO Colony, Kurnool Road, Ongole, Prakasam Dt, A.P., My wife surname is wrongly mentioned in my Passport as **INDIRAMMA YATAM** (Old Name) instead of **BOMMALA INDIRAMMA** (New Name). Henceforth my wife's name will be known as **BOMMALA INDIRAMMA** for all further purposes, vide affidavit was before the public Notary dated 20.04.2024

CHANGE OF NAME

I **A SOWJANYA** Daughter of Ex.No **14524230L**, Ex.Hav, Late **A James**, H.no.8-17-179, Society Colony, Near Hosanna Mandir, Giddalur- Vill, Giddalur Post, Giddalur - Mandal, Prakasam - District - 523357, Andhra Pradesh State That, I have changed my name from **"A SOWJANYA"** to **"ARLAGADDA SOWJANYA"** due to variation of name in the Army and Civil Documents and my Date of Birth is 21-07-1996 Vide affidavit dated 23-04- 2024.

ప్రచురణార్థము

ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహము, భట్టిప్రోలు ప్రస్తుతము రేకుల షెడ్డు గోడౌన్ నందు నిర్వహించబడుచున్నది. వసతులులేని కారణముగా వేరొక బిల్డింగ్‌నకు మార్చుటానికి నిర్ణయించుటమైనది. కావున తగు సౌకర్యాలు కలిగిన బిల్డింగ్ వసతి గృహమునకు అద్దెకు ఇవ్వడానికి అంగీకారమువున్నవారు చదరపు అడుగునకు ఏ రేటుకు ఇవ్వగలరో తెలుపుతూ కొటేషన్‌ను ఈ అడ్రెస్ నందు సమర్పించగలరు. బౌద్ధ స్తూపము ప్రక్కన, బి.సి. బాలుర వసతి గృహము, .భట్టిప్రోలు, బాపట్ల జిల్లా. ఫోన్ నెంబర్: 9032349759.

ఇట్లు,
వసతిగృహ సంక్షేమ అధికారి,
బి.సి. బాలుర వసతి గృహము, భట్టిప్రోలు.

పదవ తరగతి ధ్రువ పత్రము పోయినది

ప్రకాశం జిల్లా పొదిలి మండలం పొదిలి కి చెందిన శ్రీకాంత శ్రీకాంత్ S/o కుమార్ కు చెందిన 10వ తరగతి ధృవపత్రము ఇటీవల పొదిలి మా ఇంటి నుండి బస్టాండ్‌కు వెళ్తున్న సందర్భముగా మార్గ మధ్యంలో పోయినవి. 2017-2018 విద్యా సంవత్సరంలో దర్శి SGP ఇంగ్లీష్ మీడియం (ఓపెన్ యూనివర్సిటీ) స్కూల్‌నందు చదువుకున్న నాకు చెందిన బేరింగ్ రోల్ నెంబర్ :1808110047 గల ధృవపత్రము దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు,
శ్రీకంఠ శ్రీకాంత్, తండ్రి కుమార్
హౌస్ నెం :11/394/-6
పొదిలి పోస్ట్, పొదిలి మండలం,
ప్రకాశం జిల్లా.
సెల్ : 6305327995.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం:371/2021,
ఐ.పి.నెం:11/2021

తెలగనేని వంశీకృష్ణ ... పిటిషనర్
వర్సెస్
నారా అజయ్ (డైడ్) మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

టు,
R4) నారా పావని అలియాస్ కట్ట పావని, భర్త నారా అజయ్(లేట్), 28 సం. హిందు, గృహిణి, తండ్రి కట్ట ఆంజనేయులు, డోర్ నెం:10-1, అమ్మనబ్రోలు పోస్ట్, నాగులప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.
R5) నారా గణేష్ తండ్రి నారా అజయ్, 9 సం. విద్యార్థి, బీయింగ్ మైనర్ రిప్రజెండెడ్ బై హిజ్ మదర్ అండ్ నేచరల్ గార్డియన్ నారా పావని, కేరాఫ్ కట్టా ఆంజనేయులు, డోర్ నెం:10-1, అమ్మనబ్రోలు పోస్ట్, నాగులప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.
R6) నారా అక్షయ తండ్రి నారా అజయ్(లేట్), 7 సం. హిందువు, బీయింగ్ మైనర్ రిప్రజెండెడ్ బై హిజ్ మదర్ అండ్ నేచరల్ గార్డియన్ నారా పావని, కేరాఫ్ కట్టా ఆంజనేయులు, డోర్ నెం:10-1, అమ్మనబ్రోలు పోస్ట్, నాగులప్పలపాడు మండలం, ప్రకాశంల్లా అనువారికి,

పై నంబరు పిటిషన్లలో మీ హాజరు నిమిత్తమై శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు పంపించిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం వాయిదా తే : 03-05-2024ది అయిఉన్నది. కావున పైతేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 03-05-2024
దర్శి
తేది : **22-04-2024**

ఇట్లు
ఎస్.ఎం.బాషా,
పిటిషనర్ తరపు న్యాయవాది,
పొదిలి/దర్శి , ప్రకాశం జిల్లా,
సెల్ :9949435269.

బైకును ఢీకొన్న కారు..

- ఒకరు మృతి
- మరొకరికి గాయాలు

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

బైకును కారు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని రాయవరం గ్రామ సమీపంలోని మెడికల్ కాలేజీ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... కొనకొనమిట్ల మండలం గుర్రాల మడుగు గ్రామానికి చెందిన బోయన కాశయ్య (40) కుమారై పుష్పాలంకరణ వేడుకలు బుధవారం జరగనున్నాయి. అందులో భాగంగా సామగ్రి కొనుగోలు నిమిత్తం మృతుడు కాశయ్య తన తమ్ముడు కృష్ణయ్యను బైకుపై తీసుకొని మార్కాపురం వచ్చాడు. పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామానికి బయలు దేరాడు. ఘటనా స్థలం వద్దకు వెళ్లేసరికి మార్కాపురం నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న కారు వెనుక నుంచి బైకును ఢీకొంది. దీంతో కాశయ్య తలకు తీవ్రమైన గాయం కావడంతో అక్కడికక్కడే మతి చెందాడు. బైకు వెనుక కూర్చున కృష్ణయ్యకు తీవ్ర గాయాలయ్యాయి.

మృతిచెందిన కాశయ్య

స్థానికులు క్షతగాత్రుడిని ఆటోలో మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఇతర ప్రాంతానికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మార్కాపురం గ్రామీణ ఎస్ఐ ఎం. వెంకటేశ్వర్ నాయక్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాంబాబు

మృతుడి కుటుంబసభ్యులకు అన్నా పరామర్శ

రోడ్డు ప్రమాదం గురించి సమాచారం అందకున్న వైసిపి మార్కాపురం నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకటరాంబాబు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వ

వైసిపిలో భగ్గుమన్న విభేదాలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

బాలినేని నామినేషన్ సందర్భంగా వైసిపిలో విభేదాలు భగ్గుమన్నాయి. వైసిపి ఒంగోలు నియోజక వర్గ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఈతముక్కల, మడనూరు గ్రామాల్లో వైసిపి నాయకుల మధ్య విభేదాలు బయట పడ్డాయి. బాలినేని నామినేషన్‌కు మండల పరిధిలోని 15 గ్రామాల నుంచి వైసిపి నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు. కార్యకర్తలను తరలించే విషయంలో విభేదాలు వెలుగుచూశాయి. ఈతముక్కల సచివాలయ కన్వీనర్ , ఎంపిటిసి, వైసిపి మండల మాజీ అధ్యక్షుడు 46 వాహనాల్లో జనాన్ని తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. ఆయిల్ కోసం ఆ వాహనాలు పెట్రోల్ బంకు వద్దకు వచ్చాయి. అదే సమయంలో కొందరు సీనియర్ నాయకులు తమ వాహనాలతో ఒంగోలు వెళ్తూ పెట్రోలు బంకు వద్ద ఆగి ఉన్న వాహనాలను చూశారు. వాటిలో జనం అధిక సంఖ్యలో ఉండటంతో ఆ వాహనాల అద్దాలకు అంటించిన ఉన్న నాయకుల పేరుతో కూడిన స్టిక్కర్లను తొలగించారు. ఈ విషయం గురించి ఆ నాయకుడు జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అదే విధంగా మడనూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ, ప్రస్తుత వైసిపి గ్రామ అధ్యక్షుడు మధ్య ఆటోలు జనాలను తరలించే విషయంలో వివాదం ఏర్పడింది. చివరకూ వారిద్దరూ ఒకరినొకరు దూషించుకున్నట్లు సమాచారం. ఈ పంచాయతీ కూడా జిల్లా నాయకత్వం దృష్టికి వెళ్లినటుల తెలిసింది. దీంతో జిల్లా నాయకత్వం ఇద్దరిని పిలిపించి నచ్చజెప్పినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఐకమత్యంగా ఉండి వైసిపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కషి చేయాలని సూచించినట్లు తెలిసింది.

కిలో పొగాకు అత్యధిక రూ.272

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రంలో కిలో పొగాకు అత్యధిక ధర రూ.272 పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. వేలం కేంద్రానికి కామేపల్లి గ్రామానికి చెందిన రైతులు 762 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 612 బేళ్ల అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 150 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.272, అత్యల్ప ధర రూ.220 , సరాసరి ధర కిలో రూ.237.81పైసలు పలికినట్లు వేలం నిర్వాహణ అధికారి సునీల్ కుమార్ తెలిపారు. ఈ వేలంలో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి నియోజకవర్గం మంగళవారం 6 నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. టిడిపి తరుపున డోలా రాజేశ్వరి, డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి తరపున ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఇండిపెండెంట్లుగా నలుగురు, జై భీంరావు భరత్‌పార్టీ తరుపున ఒక 1 సెట్ నామినేషన్ దాఖలు అయినట్లు ఆర్ఎ తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు గురువారం వరకూ గడువు ఉంది.

కార్తికేయ పవన్ పరామరిస్తున్న ఎంఎంఒ రమేష్

పాఠశాలల్లో తనిఖీ

ప్రజాశక్తి-కొండపి

సమగ్రశిక్ష అకడమిడ్ మానిటరింగ్ అధికారి ఎం.రమేష్ మంగళవారం ఎంపిపిఎస్ దాసిరెడ్డిపాలెం, ఎంపిపిఎస్ కెజి. కండ్రిక పాఠశాలలను తనిఖీ చేశారు. దాసిరెడ్డిపాలెంలోని భవిత కేంద్రం తనిఖీ చేశారు. కుమ్మరిపాలెం భవిత కేంద్రంలో 3వ తరగతి చదువుతున్న విద్యార్థి నాదేండ్ల కార్తికేయపవన్ ఇంటిని సందర్శించారు. ఆ విద్యార్థి ట్యాబ్‌ను ఎలా ఉపయోగించి విద్య ఎలా నేర్చుకుంటున్నాడో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కె.సురేఖ ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సిఐ అజయ్‌కుమార్

క్రీడలతో మానసిక ఉల్లాసం : సిఐ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఒంగోలు రూరల్ సిఐ టిఎక్స్. అజయ్ కుమార్ అన్నారు. నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలో అడ్వాన్స్‌డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మంగళవారం సిఐ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.క్రీడాకారులు గెలు పోటములను సమానంగా స్వీకరించాలన్నారు. వేసవి సెలవుల్లో గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. తొలుత క్రీడాకారులను సిఐ పరిచయం చేసుకున్నారు. అనంతరం కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కొలకలూరి విజయ్, కొలకలూరి వినయ్, కొంజేటి సురేష్ బాబు ,మాదాసు రాంబాబు, నిర్వాహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. తొలిరోజు సికింగ్స్ ఉప్పుగుండూరు యుసిసి , ఉప్పుగుండూరు జిఎంసిసి జట్లు, కొత్తపట్నం ఎన్‌సివైఎఫ్ , నిడమానూరు జట్ల మధ్య పోటీలు జరిగాయి. యుసిసి ఉప్పుగుండూరు, జిఎంసిసి కొత్తపట్నం జట్లు గెలుపొందాయి.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- శింగరాయకొండ

టంగుటూరు మండలం కారుమంచి గ్రామానికి చెందిన సుభాని, అస్లాం, .మస్తాన్ వలి, రబ్బానీ, కాలేషా, అబ్దుల్ అజాం, బాజి, జీలాని, అస్లాం టిడిపిలో చేరారు. ఈదర ప్రభాకర్, మేడికొండ రవీంద్ర ఆధ్వర్యంలో మంగళవారం వారు పార్టీలో చేశారు. టిడిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా పొన్నలూరు మండలానికి చెందిన పల్లబోతు నాగేశ్వరరావు, మాధవరావు మరియు వారి బంధువులు అనూమోలు సుధాకర్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు.

టిడిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే స్వామి

పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

రూ. 2,57,750 నగదు స్వాధీనం

ప్రజాశక్తి-పామూరు

పామూరు పట్టణంలోని తిరగలదిన్నె చెక్‌పోస్టు వద్ద రూ. 2, 57,750 రూపాయల నగదును మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సైదుబాబు, తహశీల్దారు షాకీర్ పాష తెలిపారు. అందిన వివరాల ప్రకారం... పామూరు పట్టణంలోని శ్రీ సాయి ప్రొఫెషనల్ దుకాణం నిర్వాకులు ఉదయగిరి వెళ్లి సరుకు అమ్ముకొని వస్తున్నారు. తిరగలదిననే వద్ద చెకింగ్ చేయగా డ్రైవర్ గంథం త్రిమూర్తి వద్ద నగదు దొరికింది. నగదు విషయాన్ని ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు. వస్తువు అమ్మకాలు, కొనుగోలు లెక్కలు సక్రమంగా లేనందున స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

డ్రిప్ పరికరాలు దగ్ధం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో డ్రిప్ పరికరాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు బంకా వెంకటేశ్వర్లు పంట పూర్తి కావడంతో డ్రిప్ వాటర్ పరికరాలను పొలంలోనే ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో భద్రపరిచాడు. ప్రతిరోజూ పొలానికి వెళ్లి వాటిని చూసుకొని వస్తున్నాడు. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి షార్ట్ సర్క్యూట్‌తో మంటలు రేగడంతో డ్రిప్ పరికరాలు కాలి బూడిదయ్యాయి. దీంతో రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలన్నారు.

సార్వత్రిక సమరం

ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థి అన్నా రాంబాబు

రాంబాబు ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - పొదిలి

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకుంది. మండలంలోని ఓబులక్కపల్లిలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన మార్కాపురం వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబుకు ఎపిఆర్ గ్రూప్ అధినేత, వైసిపి యువ నాయకులు ఆవుల కృష్ణారెడ్డి, సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. రాంబాబును శాలువాతో సత్కరించారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎంఎల్ఎగా తనను గెలిపించి మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాల్సిన అందరిపై ఉంద న్నారు. కొండాయపాలెం, సలకనూతల, మాదిరెడ్డిపాలెం, నందిపాలెం గ్రామాల్లో రాంబాబు ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, వాకా వెంకటరెడ్డి, ఆవుల చంద్రశేఖరరెడ్డి, గోలమారి చెన్నారెడ్డి, వి సాయి రాజేశ్వరరావు, యక్కలి శేషగిరిరావు, ఆవుల జయరాంరెడ్డి, వాకా సుబ్బారెడ్డి, గుంటూరి పిచ్చిరెడ్డి, సంగు గోపాలరెడ్డి పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో కందుల నారాయణరెడ్డి

కందుల సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-పొదిలి

టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సమక్షంలో పట్టణంలోని 3, 4వ వార్డుల నుండి 80 కుటుంబాలు, బుచ్చన్నపాలెం నుండి 10 కుటుంబాలు టిడిపిలో మంగళవారం చేరారు. మాజీ జడ్పీటీసీ కాటూరి వెంకట నారాయణ బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుర్దూస్ ఆధ్వర్యంలో మస్తాన్ బాషా, అహమ్మద్, జహీర్, షేక్ మస్తాన్ బాష, మహమ్మద్, షేక్ జహీర్ (గోర), షేక్ షాజ హాన్, షేక్ కదారవాలి (బుద్దు), షేక్ బాజీ, షేక్ మస్తాన్ (టింకు), షేక్ బాబు, షేక్ బాజి (గుడ్డు), మస్తాన్ బి టిడిపి లో చేరారు. బుచ్చన్నపాలెం నుండి గెల్లి వెంకటేశ్వర్లు, ఒక్కయ్య, మల్లెల మహానంది, మల్లెల డేవిడ్, బూదాల యోబు, కిన్నెర వంశి, ఎర్రో అంజిరెడ్డి టిడిపిలో చేరారు.

ఇండియన్ ప్రజాబంద్ అభ్యర్థి మెరుగుపాల సదాశివరావు

ప్రజాబంద్ అభ్యర్థి సదాశివరావు నామినేషన్

ప్రజాశక్తి - రేపల్లె

ఇండియన్ ప్రజా బంద్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థిగా మెరుగుపాల సదాశివరావు ఎన్నికల అధికారి, ఆర్డిఓ హేలా షారోన్‌కు నామినేషన్ పత్రాలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపిని ఓడించేది తమ పార్టీ ఒకటేనని అన్నారు. మణిపూర్‌లా కాకుండా ఉండాలంటే మతతత్వ బిజెపిని ఓడించాలని అన్నారు. కార్యక్రమంలో పి రవి, పి చంద్ర, సుధీర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కోలాహలంగా నరేంద్రవర్మ నామినేషన్

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి అభ్యర్థి నరేంద్ర వర్మ నామినేషన్ ర్యాలీకి వచ్చిన జనంతో రహదారులు పసుపు రంగు అద్దుకున్నాయి. వేగేశన నరేంద్ర వర్మ నామినేషన్ కోలాహలంగా నిర్వహించారు. పిట్టలవానిపాలెం మండలం అల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి వందలాది కార్లు, ద్విచక్ర వాహనాల ర్యాలీతో బయలు దేరారు. రెండు కిలోమీటర్ల మేర వాహన శ్రేణితో సాగిన ర్యాలి మండలంలోని చందోలులో భగళా ముఖి అమ్మవారికి నరేంద్ర వర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి ర్యాలీ రెడ్డిపాలెం సెంటర్‌కు చేరుకోగానే తెలుగు యువత అధ్యక్షుడు కలకోట కిషోర్‌రెడ్డి, శంకరరెడ్డి ర్యాలీకి స్వాగతం పలికారు.

ప్రత్యేక వాహనంపై నరేంద్రవర్మ, టి కృష్ణప్రసాద్

వందలాది మందితో ర్యాలీలో కలిసి సాగారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా అభిమానంతో ముందుకు సాగారు. నల్లమోతువారి పాలెం గ్రామానికి చెందిన బీసాబత్తిని గోపి ప్రధాన రహదారిపై గజమాలతో నరేంద్ర వర్మకు స్వాగతం పలికారు. టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు జనసేన, బిజెపి నాయకుల ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేశారు. రెడ్డిపాలెం, బిడారుదిబ్బ, బుద్దాం, కర్లపాలెం, నందిరాజుతోట, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ, దరివాద కొత్తపాలెం చేరుకున్న ప్రచార రథంపై బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ వద్ద నుండి బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్, మాజీ టీడీపీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌తో కలిసి పాత బస్టాండుకు చేరుకున్నారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో సతీష్ ప్రభాకర్‌తో కలిసి ఎన్నికల అధికారి చామకూరి శ్రీధర్‌కు నామినేషన్ పత్రాలు అందజేసి ప్రతిజ్ఞ చేశారు.

బాలాజీ నామినేషన్.. భారీ ర్యాలీ

ప్రజాశక్తి - పర్చూరు

వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి యడం బాలాజీ నామినేషన్ మంగళవారం దాఖలు చేశారు. చీరాలలోని ఆయన స్వగృహం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి కారంచేడు, పర్చూరు, నాగుల పాలెం, పర్చూరు వ్యవసాయ మార్కెట్ మీదుగా బొమ్మల కూడలికి చేరుకున్నారు. అక్కడ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై మద్దతు తెలిపారు. అనంతరం రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుని నామినేషన్ రెండవ సెట్టు పత్రాలను రిటర్నింగ్ అధికారి రవీందర్‌కు అందజేశారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ వైసిపి అభ్యర్థి నందిగం సురేష్, బాపట్ల జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, బత్తుల బ్రహ్మానందరెడ్డి, రావి రామనాథం బాబు పాల్గొన్నారు.

యడం బాలాజీ నామినేషన్‌కు భారీగా హాజరైన కార్యకర్తలు

యద్దనపూడి : పర్చూరు వైసిపి అభ్యర్థి యడం బాలాజీ నామినేషన్‌కు బాపట్ల ఎంపి అభ్యర్థి నందిగం సురేష్ రావడంతో పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తల వాహన శ్రేణితో యద్దనపూడి, యనమదల గ్రామాల మధ్య చాలా సేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. సూరవరపుపల్లి సర్పంచ్ వెంకటప్పయ్య, యనమదల సర్పంచ్ పథ్వి రాజ్, యద్దనపూడి నాయకుడు రావూరి వేణు, పూనూరి సర్పంచ్ సుధాకర్, కృష్ణయ్య, జి వెంకటరావు, రాంబాబు ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్నారు.

ఆమంచి కృష్ణమోహన్ నామినేషన్

మద్దతు పలికిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-చీరాల

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి చీరాల అభ్యర్థి గా మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మాజీ ఎంపీ జేడీ శీలంతో కలిసి తన నామినేషన్ వేశారు. నామినేషన్ సందర్భం గా ఆమంచి కృష్ణమోహన్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, ఎన్ బాబురావు, పి కొండయ్య, ఎల్ జయరాజు పలువురు నాయకులు సంఘీభారం తెలియజేస్తూ సిపిఎం జెండాలతో నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ వేటపాలెం, చీరాల ప్రధాన రహదారిలో సాగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా చీరాలకు వచ్చిన పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి స్థానిక గడియార స్తంభం సెంటర్లో ఏర్పాటు చేసిన ప్రచార సభ వరకు ఈ ర్యాలీ వెళ్లింది. ర్యాలీలో నారపరెడ్డి, గవిని నాగేశ్వరరావు, సాయిరామ్ పాల్గొన్నారు.

నామినేషన్ వేస్తున్న ఆమంచి

ఆమంచి నామినేషన్ ర్యాలీలో మద్దతు పలుకుతున్న సిపిఎం నేతలు

ఆమంచికి కాంగ్రెస్ కండువా

ఆమంచి కృష్ణమోహన్ నామినేషన్‌లో భాగంగా వైఎస్ షర్మిల ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. గడియారం స్తంభం సెంటర్లో ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన ప్రచార సభకు షర్మిల చేరుకున్నప్పటికీ ఎండ తీవ్రత పెరగడం, అప్పటికే ఆలస్యం కావడం కారణంగా ప్రచారం చేయకుండానే వెంటనే వెళ్లిపోయారు. దీంతో ఆమంచి అనుచరులు అసంతృప్తి చెందారు.

ఆడబిడ్డలకు సమాన హక్కు టిడిపి సిద్ధాంతం

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి ఝాన్సీ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని నార్నెవారి పాలెంలో టిడిపి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి రవి కుమార్ కు మద్దతుగా ఆయన సతీమణి గొట్టిపాటి ఝాన్సీ మంగళ వారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రజలకు, మహిళలకు జరిగే మేలు వివరించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంఎల్ఎ, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టిడిపి మేనిఫెస్టోలో మహిళలకు అగ్రస్థానం కల్పించినట్లు తెలిపారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం ద్వారా ఏడాదికి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500వారి ఖాతాలో జమ చేస్తారని అన్నారు. మహిళలపై జరిగే దాడులకు కఠిన శిక్షలు అమలు చేస్తామని అన్నారు. ఆడపిల్లలు చదువుకోవాలనే కళాశాలల్లో 33శాతం రిజర్వేషన్ ఇచ్చామని అన్నారు. డ్వాక్రా సంఘాలకు ఆర్థికసాయం అందించి వడ్డీలేని రుణాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. జగన్‌రెడ్డి వడ్డీ లేని రుణాలు ఇవ్వట్లేదని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే రూ.10లక్షల వరకు వడ్డీలేని రుణం ఇస్తామని చంద్రబాబు ప్రకటించారని చెప్పారు. ఐదేళ్లలో మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయని అన్నారు. మహిళలు అదృశ్యమైన కేసులు పెరిగాయని అన్నారు. మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు పెరిగాయి అన్నారు. మహిళలు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. ఇలాంటి మహిళా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

నార్నివారిపాలెంలో ప్రచారంలో గొట్టిపాటి ఝాన్సీ

డాక్టర్ గణేష్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - రేపల్లె

వైసిపీ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రజలు తమను గెలిపిస్తాయని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. మండలంలోని లంకెవాని దిబ్బ, చెన్నుపల్లివారిపాలెం, రుద్రవరం వరకు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే సంక్షేమ పథకాలు మిన్నగా అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందారని, అందరూ వైసీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఓటు వేయించేందుకు అవసరమైన అవకాశాలను నాయకులు కల్పించాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని అన్నారు. లంకెవాని దిబ్బ గ్రామానికి చెందిన తమ్మ రామ్మోహనరావు కుటుంబ సభ్యులు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు ఆధ్వర్యంలో వైసిపి పార్టీలో చేరారు. కార్యక్రమంలో మోపిదేవి రాజీవ్, వైసీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థి డాక్టర్ గణేష్

సార్వత్రిక సమరం

పేదల సంక్షేమమే ధ్యేయం

జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, నందిని

ప్రజాశక్తి-కురిచేడు

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. మండల కేంద్రమైన కురిచేడులో బూచేపల్లి నందినితో కలిసి వెంకాయమ్మ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ తన సుబ్బారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దర్శి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కురిచేడు మండలంలోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో తన కుమారుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, కురిచేడు సర్పంచి కేశనపల్లి కృష్ణయ్య. జడ్‌పిటిసి నుసుం వెంకట నాగిరెడ్డి, కురిచేడు ఎంపిటిసి బుల్లం వెంకట నరసయ్య, ఆవుల లక్ష్మీదేవి, వైసిపి మండల కన్వీనర్ యన్నాబత్తిన సుబ్బయ్య, గోగులమూడి లింగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి విజయకుమార్



టిడిపిలో చేరిన వారితో విజయకుమార్

ప్రజాశక్తి-చీమకుర్తి

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి సంతనూతల పాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్. విజయ కుమార్ తెలిపారు. ముస్లిం నాయకుడు ఎస్‌కె. అప్‌సాలేహా ఆధ్వర్యంలో పలువురు ముస్లింలు టిడిపిలో చేరారు. విజయకుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టిడిపి జిల్లా నాయకుడు కాట్రగడ్డ రమణయ్య ఆధ్వర్యంలో పాటిమీద పాలెంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ ఇంటింటికీ తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాట్రగడ్డ రమణయ్య, మన్నం ప్రసాదు, కందిమళ్ళ గంగాధరరావు, యండ్లవల్లి రామబ్రహ్మం,ఉన్నం సుబ్బారావు,ఎస్‌కె. అప్‌సాలేహా, రఫి, అమానుల్లా, మోమిన్, జానీ,సూరంపల్లి హనుమంత రావు, గొల్లపూడి కోటేశ్వరరావు, నర్రా నాగరాజు, రాయపాటి శ్రీను, బాజీ, శేషయ్య,మాజీ సర్పంచి కరుణాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు డాక్టర్ ఉగ్ర నామినేషన్

ప్రజాశక్తి-కనిగిరి

టిడిపి కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు టిడిపి జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు పాలూరి సత్యం, సభ్యులు ఈదర రవికుమార్ తెలిపారు. ఉగ్ర నామినేషన్ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు. నామినేషన్ సందర్భంగా కనిగిరిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేయ నున్నట్లు వారు తెలిపారు.

సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా షేక్ నజీర్ బాషా నామినేషన్

ప్రజాశక్తి -కనిగిరి

సమాజ్ వాది పార్టీ కనిగిరి నియోజక వర్గ అభ్యర్థిగా షేక్ నజీర్ బాషా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాల యంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు, నాయకులు కార్తీక్ రాజు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దమ్ము వెంకటేష్ నామినేషన్

ప్రజాశక్తి -కనిగిరి

లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజక వర్గ అభ్యర్థిగా దమ్ము వెంకటేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుతతన మిత్రులు, అనుచరులతో కలసి ఒంగోలు బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయానికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపితోనే గ్రామాల అభివృద్ధి

డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-దర్శి

వైసిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మారెడ్డిపల్లి, చందలూరు, చందలూరు ఎస్‌సికాలనీ, బట్టువారిపల్లి, పులిమి వారిపల్లి, తుమ్మెదలపాడు గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ వైసిపి అధికారంలోకి వస్తే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగినట్లు తెలిపారు. చంద్రబాబు నాయకుడి కల్లబొల్లి మాటలు చెప్పి నమ్మే పరిస్థితులు ప్రజలు లేరని తెలిపారు.

ఈ సందర్భంగా దర్శి నగర పంచాయతీలోని శివరాజ్‌నగర్‌కు చెందిన పలువురు వైసీపీలో చేరారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు కుమ్మిత అంజిరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, డాక్టర్ ఎస్‌ఎం.బాషా, వైసిపి నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

దేవాలయాల పాలక వర్గాల్లో

నాయీబ్రాహ్మణులకు ప్రాధాన్యత : లక్ష్మి

ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

టిడిపి అధికారంలోకి వస్తే దేవాలయాల పాలక వర్గంలో నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యత కల్పించన్నటు టిడిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శి నగర పంచాయతీలోని గడియార స్తంభం సెంటర్‌లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణులను కలసి వారితో మాట్లాడారు. టిడిపితోనే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సమన్యాయం జరుగుతుందన్నారు. వైసిపిలో పేదలందరికీ అన్యాయం జరిగిందన్నారు. అనంతరం మండల పరిధిలోని రామచంద్రపురం, కొత్తవెంక టాపురం, తూర్పు వెంకటాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే టిడిపి లక్ష్యమని తెలిపారు. తనను ఆదర్శిస్తే నియోజక వర్గ పరిధిలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి అన్ని విధాల మేలు జరుగుతుందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అన్ని విధాల నష్టపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఐటీడీపీ ఉపాధ్యక్షుడు మారెళ్ళ వెంకటేశ్వర్లు, నాయకులు మూర్తియ్య, సుబ్బయ్య, పిచ్చయ్య పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన చంద్రమోహన్‌తో ఆదిమూలపు సురేష్

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని కట్టావారిపాలెంకు చెందిన టిడిపి నాయకుడు కోటపాటి చంద్రమోహన్ వైసిపి నాయకుడు బొక్కిసం సుబ్బారావు ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. వైసిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆయనికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కరణం వెంకటేష్ నామినేషన్

ప్రజాశక్తి - చీరాల

వైసిపి చీరాల నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బుధవారం నామి నేషన్ దాఖలు చేయనున్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులతో ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలు అందజేయనున్నారు. అందుకు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తొలుత పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం నామినేషన్ వేయనున్నట్లు వైసిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

ఎమ్మెల్సీ పోతుల సునీత

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

ప్రజాశక్తి-కొండపి

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచినట్లు ఎమ్మెల్సీ పోతుల సునీత తెలిపారు. వైసిపి కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంచి విద్యావేత్త అని పేర్కొన్నారు. స్థానిక మద్దులూరు రోడ్డులోని వైసిపి కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన ఆదిమూలపు సురేష్ నామినేషన్ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారని తెలిపారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కొండపిలో వైసిపి జెండా ఎగరవేసి జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, నాయకులు బొక్కిసం సుబ్బారావు, వైసిపి నాయకులు,పాల్గొన్నారు.

బి.ఫారం అందుకున్న కొండలరావు

ప్రజాశక్తి -శింగరాయకొండ

విసికె పార్టీ కొండపి నియోజకవర్గ అభ్యర్థి అంబటి కొండలరావు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌జె. విద్యాసాగర్ , జిల్లా అధ్యక్షుడు ఎం.ఆదినారాయణ చేతుల మీదుగా మంగళవారం బి.పారం అందజేశారు. అంబటి కొండలరావు స్వగ్రామం శింగరాయకొండ మండలం పాకల గ్రామం. ఆయన డాక్టర్ అంబేద్కర్ పీపుల్స్ జేఏసీ జాతీయ అధ్యక్షుడిగా పనిచేస్తూ విసికె పార్టీలో చేరి బి.ఫారం అందుకున్నాడు. ఈ నెల 25న నామినేషన్ దాఖలు చేయనున్నట్లు కొండలరావు తెలిపాడు.

గంగాడి తోషితకు అభినందనలు

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు నగర పరిధిలోని 9వ డివిజన్ కొప్పోలు గ్రామానికి చెందిన గంగాడి తోషిత పదో తరగతి పరీక్షల్లో 555 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా తోషితను ఆమె తల్లిదండ్రులు గంగాడి రామకృష్ణ, గంగాడి అనిత, గ్రామస్తులు పసులేటి సుబ్బారావు, వై. శ్రీనివాసరావు, చంద్రశేఖర్, జి.శ్రీనివాసరావు, జిరవి తదితరులు మంగళవారం అభినందించారు.

గంగాడి తోషిత

80 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-కొండపి

సాంఘిక సంక్షేమశాఖ, సహాయ సాంఘిక సంక్షేమశాఖ అధికారి పరిధిలోని వసతి గృహాల్లో మొత్తం 90 మంది విద్యార్థినీ, విద్యార్థినులు పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 72 మంది పాసయ్యారు. 80 శాతం ఉత్తీర్ణ నమోదైంది. కొత్తపట్నం బాలుర వసతి గృహానికి చెందిన మల్లాల శివతేజ 576 మార్కులు సాధించాడు. శింగరాయకొండ ప్రభుత్వ బాలుర వసతి గహంలో తన్నీరు వెంకటేశ్వర్లు 542, ఘంటా చైతన్య 515 మార్కులు సాధించారు. చీమకుర్తి ప్రభుత్వ బాలికల వసతి గహంలో తాళ్లూరి అనూష 524 మార్కులు సాధించింది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సహాయ సాంఘిక సంక్షేమశాఖ అధికారి దానయ్య అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు అభినందనలు

సిఎస్ పురంరూరల్ : పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ పాఠశాల ఉన్నాయి. 178 మంది ఇంగ్లీష్ మీడియం, 175 మంది తెలుగు మీడియం మొత్తం 353 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అందులో 325 మంది ఉత్తీర్ణత సాధించారు. పెదరాజుపాలెం, అరివేముల పాఠశాలల విద్యార్థులు నూరు శాతం, సి. నాగులవరం పాఠశాల విద్యార్థులు 97 శాతం, అంబవరం పాఠశాల విద్యార్థులు 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. పెదరాజుపాలెం పాఠశాలకు చెందిన కె. జ్యోత్స్న తేజ 579, సిఎస్‌పురం పాఠశాలకు చెందిన షేక్ అప్సనా 567, సి.నాగులవరం పాఠశాలకు చెందిన జివి. ప్రసన్న 552 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

సుమశ్రీని అభినందిస్తున్న ఎంఇఒలు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

నాగులుప్పలపాడు : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మాచవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి కె. సుమశ్రీ 587 మార్కులు సాధించింది. మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. అత్యధిక మార్కులు సాధించిన సుమశ్రీని స్థానిక విద్యావనరుల కేంద్రంలో ఎంఇఒలు టి.రవి , ఇవి.రమణయ్య మంగళవారం అభినం దించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న డాక్టర్ సతీష్

'స్మార్ట్ జెన్'లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - శింగరాయకొండ

శింగరాయకొండలోని స్మార్ట్‌జెన్ గ్లోబల్ స్కూల్‌లో గ్రాడియేషన్ డే మంగళవారం నిర్వహించారు. బాల, బాలికలు ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీ విద్యకు ప్రమోషన్ అవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు మాతా శిశు వైద్యశాల వైద్యుడు డాక్టర్ సతీష్ చేతుల మీదుగా బాల, బాలికులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు, బహు మతులు అందజేశారు. అనంతరం డాక్టర్ సతీష్ మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే విద్యార్థులు చదవుపట్ల ఆసక్తి కనపరిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. బట్టి బట్టి చదివే విద్యార్థుల చేత స్వస్తి చెప్పిం చాలన్నారు. పాఠశాల చైర్మన్ అండ్ కర స్పాండెంట్ డాక్టర్ ఎన్. గీతారాణి, పి. శీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు విషయంలో ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. అనంతరం చిన్నారులు డ్యాన్స్‌లతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.లలిత, ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరిహరక్షేత్రం వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-చీమకుర్తి

శ్రీహరిహరక్షేత్రం 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశాఖ శారద పీఠం ఉత్తరాధికారి శ్రీస్వాత్మా నందేంద్ర సరస్వతిస్వామి పర్యవేక్షణలో పూర్ణాహుతి, మహాకుంభాభిషేకం, మహా సంప్రోషణ కార్యక్రమాలు మంగళవారం ర్వహించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు లక్ష్మిపద్మావతి దంపతులకు ,విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతికి ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం హోమాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ శ్రీహరిహరక్షేత్రం 18వ వార్షికోత్సవాలు నిర్వహించు కోవడం సంతోషంగా ఉందన్నారు. చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమకే కాకుండా ఆధ్యాత్మికంగా కూడా వెలుగొందు తుందన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం నగరోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వర్లు వెంకట సుబ్బమ్మ ట్రస్టు సభ్యులు శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సూర్య ప్రకాశరావు, శిద్దాపెద్దబాబు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా బాలాజీ దంపతులు, శివరామ్, శిద్దా సుధాకర్, ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరి నారాయణ, మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి, బొమ్మిశెట్టి కిరణ్, గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఎ. గిరిబాబు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న శిద్దా రాఘవరావు దంపతులు

నాగభూషణ చారిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండల పరిధిలోని చెన్నపునాయునిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ ఆంగ్ల బాషా నాటక రచయిత విలియం షేక్ స్పియర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి గౌరవించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయుడు షేక్ చాంద్‌బాషా మాట్లా డుతూ విద్యార్థులు ఆంగ్లభాషాపై పట్టు సాధించాలన్నారు. అనంతరం మేలో ఉదోగ్య విరమణ చేయనున్న గణేషునిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొట్లూరి నాగభూషణ చారి, ఆంగ్ల ఉపాధ్యా యుడు షేక్ షరీఫ్ అహ్మద్‌ను పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబవరం ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పూర్ణిమ, రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు షేక్ గౌస్, పిఎంసి చైర్మన్ ఖాదర్ రజాక్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి

వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి సురేష్

ప్రజాశక్తి -శింగరాయకొండ

పేదలకు సంక్షేమపథకాలు అందిచేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు వైసిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. టంగుటూరు మండలం ఎం. నిడమనూరు ఎస్‌సి కాలనీలో పల్లెపల్లెకు సిద్ధం కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సురేష్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైపిపితోనే పేదల సంక్షేమం సాధ్యమని తెలిపారు. టిడిపి పాలనలో పేదలు నష్టపోయినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందాలంటే వైసిపి మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సనీత, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి సురేష్

కోటపాటి జనార్ధన్‌కు సన్మానం

ప్రజాశక్తి-పామూరు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌ను మండల పరిధిలోని బొట గుండూరు గ్రామంలో టిడిపి నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లెబోయిన బాలబ్రహ్మం ఆధ్వర్యంలో జనార్ధన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోట్ల నాగార్జున,మాజీ సర్పంచి మల్లెబోయిన బాలబ్రహ్మం గురుబ్రహ్మం ,బ్రహ్మయ్య, బాలకోటేష్ ,మేకల బాలగంగయ్య ,ఎం. శివయ్య ,ఎం.బాబు ,రాజు ,రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనార్ధన్‌ను సన్మానిస్తున్న నాయకులు

వేమూరి రామయ్యకు పరామర్శ

ప్రజాశక్తి-పిసిపల్లి

టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య అనారో గ్యంతో బాధపడుతూ చెన్నైలో చికిత్స పొంది పిసిపల్లికి వచ్చారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు రామయ్యను మంగళ వారం పరామర్శి ంచారు. ఆయన ఆరోగ్య విషయాలపై ఆరా తీశారు. రామయ్యను పరామర్శించిన వారిలో విశ్రాంత ఉపాధ్యాయుడు చల్లా చెన్నయ్య, ఐటిడిపి నాయకులు మూలే సత్యంరెడ్డి, వెంగళాయలపల్లి సర్పంచి కరణం తిరుపతిరావు, కడప ఓబుల్‌రెడ్డి, నారాయణ తదితరులు ఉన్నారు.

రామయ్యను పరామర్శిస్తున్న నాయకులు

కొండపిలో 'జనంలోకి మనం'

ప్రజాశక్తి-కొండపి

స్థానిక జెండా జెట్టు సెంటర్ వద్ద పోస్టల్ శాఖ అధికారులు జనంలోకి మనం అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ సౌత్ సబ్ డివిజన్ అధికారి రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ పోస్టల్ శాఖలోఉన్న యాక్సిడెంట్ పాలసీల గురించి ప్రజలకు వివరించారు. యాక్సిడెంట్ పాలసీ చేయించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోస్టల్ సిబ్బంది

ఎస్ఐ అత్యుత్సాహం

- టిడిపి నేతపై ఎస్ఐ దురుసు ప్రవర్తన
- ఎస్పీకి ఫోన్‌లో ఫిర్యాదు చేసిన ఏలూరి
- ఎస్ఐకు షోకాజ్ నోటీసు జారీ చేసిన ఎస్పి

ప్రజాశక్తి-పర్చూరు, బాపట్ల జిల్లా

పర్చూరు ఆర్వో కార్యాలయం వద్ద విధుల్లో ఉన్న ఎస్ఐ నాగశివారెడ్డి తెలుగుదేశం పార్టీ నేతలపై దురుసుగా ప్రవర్తించడం వివాదాస్పదమైంది. మంగళవారం టిడిపి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసేందుకు పర్చూరు ఆర్వో కార్యాలయానికి వచ్చారు. అప్పటికే ఎమ్మెల్యే ఏలూరికి ప్రపోజర్‌గా పర్చూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు షంషుద్దీన్, అడ్వకేట్ కొల్లా నరేందర్ కార్యాలయంలో ఉన్నారు. ముందుగా ఎమ్మెల్యే ఏలూరి సోమవారం వేసిన నామినేషన్‌కు ప్రమాణం చేసేందుకు లోపలికి వెళ్లారు. రెండో సెట్ నామినేషన్‌కు వేచి చూస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న పార్టీ మండల అధ్యక్షుడు షంషుద్దీన్‌పై ఎస్ఐ నాగశివారెడ్డి ఒక్కసారిగా రెచ్చిపోయారు. 'నువ్వు ఇక్కడ ఎక్కడ ఎందుకు ఉన్నావు' అంటూ దుర్భాషలాడారు. ఎస్ఐ దురుసు ప్రవర్తనతో అక్కడున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. టిడిపి నేతలపై ఎస్సై నాగశివారెడ్డి వ్యవహరించిన తీరు తెలుసుకున్న ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అక్కడికి వచ్చి తమ పార్టీ నేత, తన ప్రపోజర్‌పై దురుసుగా ప్రవర్తించడం ఏమిటని ప్రశ్నించారు. 'బూతులు ఎలా తిడతావు...బూతులు తిట్టే అధికారం నీకు ఎవరు ఇచ్చారు.?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎక్కడా కూడా ఎన్నికల నిబంధనలను

డీఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న ఏలూరి

విస్మరించలేదని, తిట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.

ఏలూరి ఫిర్యాదు

ఆర్వో కార్యాలయం వద్ద విధుల్లో ఉన్న డీఎస్పీ శ్రీనివాసరావు దృష్టికి ఎమ్మెల్యే ఏలూరి జరిగిన ఘటన గురించి వివరించారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దష్టికి తీసుకెళ్తానని డీఎస్పీకి చెప్పారు. నిబంధనల ప్రకారం ఇక్కడ జరిగిన విషయాన్ని రాతపూర్వకంగా ఉన్నతాధికారులకు అందజేయాలని డీఎస్పీని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. తాను కూడా ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

ఎలక్షన్ కమిషన్‌కి ఫిర్యాదు చేస్తాం..

అభ్యర్థితో వచ్చిన ప్రపోజర్‌పై ఎస్ఐ నాగశివారెడ్డి అనుచిత వ్యాఖ్యలు దురుసు ప్రవర్తనపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎలక్షన్ కమిషన్‌కు, జిల్లా ఎస్పీకి, రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ప్రవర్తించిన తీరుపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఇటీవల వరకు బల్లికురవ ఎస్సైగా పనిచేసిన నాగ శివారెడ్డి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడైన ఓ వద్ధుడిని దారుణంగా కొట్టి తన ప్రతాపాన్ని చూపించాడు. పలు ఆరోపణల నేపథ్యంలో సదరు ఎస్ఐని అక్కడ నుంచి విఆర్‌కు బదిలీ చేశారు. ఎన్నికల బందోబస్తులో భాగంగా పర్చూరు ఆర్ఓ కార్యాలయం (తహశీల్దార్ కార్యాలయం) వద్ద విధుల్లో ఉండి.. టిడిపి నేతపై దురుసుగా వ్యవహరించారు.

ఎస్ఐకి షోకాజ్ నోటీసు జారీ

ఎమ్మార్వో కార్యాలయం వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నాగశివారెడ్డిని అన్నంబొట్లవారిపాలెం చెక్ పోస్ట్ విధులకు పంపినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎస్ఐ నాగశివారెడ్డిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పిలిపించి సదరు విషయంపై వివరణ కోరామన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ సదరు విషయంపై ఎస్ఐకి షోకాజ్ నోటీస్ జారీచేసారు. ఘటనపై ప్రత్యేక విచారణ అధికారిగా బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకష్ణని నియమించారు.

పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వరల్డ్ బుక్ డే సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలతో పుస్తక ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఒక మంచి పుస్తకాన్ని మొదటిసారి చదివితే ఒక కొత్త స్నేహితుని సంపాదించినట్లు ఉంటుందన్నారు. మళ్లీ మళ్లీ చదివితే పాత స్నేహితుడిని కలిసిన ఆనందం లభిస్తుందన్నారు. సామాన్యుల జీవిత కథలు మనుషుల మాటల్లో నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య, గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ బండ్లమిట్ట ఉపాధ్యాయురాలు పద్మావతి, సామాజిక కార్యకర్త నున్నా ఆంజనేయులు, గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, అనిల్‌బాబు పాల్గొన్నారు.

టిడిపికి వేసినా..వైసిపికి వేసినా..

ఆ ఓట్లన్నీ బిజెపి ఖాతాలోకే..

- పదేళ్ల కాలంలో రాష్ట్రం అధోగతి పాలయింది
- కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి -కర్లపాలెం, బాపట్ల జిల్లా

'స్వార్ధ ప్రయోజనాల కోసం సిఎం జగన్ బిజెపితో అక్రమ, రహస్య పొత్తు పెట్టుకోగా.. చంద్రబాబు నేరుగానే మోడీతో పొత్తు పెట్టుకున్నారు. బిజెపి అధికారంలో ఉన్న కారణంగానే ఈ పొత్తులు పొడిచాయి. ఈ ఎన్నికల్లో జగన్, చంద్రబాబులకు ఓటు వేస్తే మోడీకి వేసినట్లే.. ఆ ఓట్లన్నీ బిజెపి, మోడీ ఖాతాలోకి చేరతాయి.' అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. ఎపి న్యాయ యాత్రలో భాగంగా బాపట్ల మండలం కర్లపాలెంలో మంగళవారం జరిగిన బహిరంగ సభలో షర్మిల ప్రసంగించారు. గడిచిన పదేళ్ల కాలంలో ఆంధ్ర రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో ఐదు సంవత్సరాలు చంద్రబాబు నాయుడు, మరో ఐదేళ్ల పాటు జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని పరిపాలించి అధోగతి పాలు చేశారన్నారు. రాష్టంలో జరిగిన అభివద్ధి శూన్యమని, మనకు రాజధాని లేదని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి.. చేతుల్లో చిప్ప పెట్టారని ఆరోపించారు. మన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వచ్చి ఉంటే నియోజకవర్గానికి 100 పరిశ్రమలు వచ్చేని, కానీ అటు చంద్రబాబు గానీ, ఇటు జగన్మోహన్‌రెడ్డి గానీ ప్రత్యేక హెూదా తేలేకపోయారని చెప్పారు. బిజెపి మెడలు వంచుతాం అన్న జగన్మోహన్‌రెడ్డి ప్రధాని మోడీ ముందు మోకరిల్లారన్నారు. వాస్తవంగా మనకు 10 ఏళ్ల క్రితమే ప్రత్యేక హెూదా రావాల్సి ఉందన్నారు. చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని దిక్కుతోచని స్థితిలోకి పంపారన్నారు. ఏనాడూ కూడా వారు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా అడిగింది లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధ్యమని చెప్పారు. తనకు తాను పులిగా చెప్పుకునే జగన్ బిజెపి ముందు పిల్లిగా మారారని చెప్పారు. సిఎం జగన్‌కు రాష్ట్రంలోని రైతులు సమస్యలు పట్టలేదన్నారు. గత ఎన్నికల సమయంలో ధాన్యం కొనుగోలుకు రూ 3 వేల కోట్లతో నిధి ఏర్పాటు చేస్తానన్నారని, రూ.4 వేల కోట్లు పంట నష్టం కోసం నిధి ఏర్పాటు చేస్తానన్నారని హామీ ఇచ్చారని, కానీ రైతులకు ఎలాంటి నష్టపరిహారం నేటికీ దక్కలేదన్నారు. నల్లమడ ఆధునీకరణ లేదని, ఏటా ఇస్తానన్న జాబ్ క్యాలెండర్ లేదని, రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ గాలిలో కలిసిందన్నారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి భూబకాసురుడుగా మారాడని, ఇసుక దోపిడి యధేశ్చగా జరిపారని, పేద, బలహీన వర్గాల స్థలాలు తక్కువ ధరకు కొని అమ్మకాలు జరిపిన ఘనత ఎమ్మెల్యేదన్నారు. బాపట్ల అసెంబ్లీ నుంచి గంటా అంజిబాబును, బాపట్ల పార్లమెంట్ నుంచి జేడీ శీలంను గెలిపించాలని కోరారు. సభలో మాజీ మంత్రి జేడి శీలం, జిల్లా పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు, కాంగ్రెస్ పార్టీ నేతలు దేవరాజు, ఫిరోజ్ బేగ్, శివ, శంకరరెడ్డి, బాబూరావు, బక్కా రోశయ్య పాల్గొన్నారు.

ఆరోపణలు రుజువు చేస్తే

రాజకీయ సన్యాసం చేస్తా..

సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు సవాల్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

చీమకుర్తి గ్రానైట్ యజమానుల వద్ద తాను కమిషన్లు తీసుకున్నానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిలా చేసిన ఆరోపణలు రుజువు చేస్తే తాను రాజకీయ సన్యాసం చేస్తానని సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు అన్నారు. మంగళవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ షర్మిలా తనపై వ్యక్తిగత విమర్శలు, అసత్య ఆరోపణలు చేశారని సుధాకర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. తాను గ్రానైట్ వ్యాపారులను బెదిరించి, కమిషన్లు తీసుకున్నట్లు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని బైబిల్ మీద ప్రమాణం చేస్తానని, షర్మిలా కూడా తాను అవినీతికి పాల్పడినట్లు బైబిల్ మీద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. షర్మిలా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇచ్చిన ప్యాకేజీ తీసుకొని జగన్‌మోహన్‌రెడ్డి మీద అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఆమె ఒక విఫల రాజకీయ నాయకురాలు అని సుధాకర్ బాబు చెప్పారు.

నామినేషన్ల సందడి..

- ఒంగోలు పార్లమెంట్‌కి 8..
- అసెంబ్లీలకు 40..
- బాపట్ల పార్లమెంట్‌కు నాలుగు దాఖలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతోంది. మంగళవారం ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గానికి 8 నామినేషన్లు, జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు 40 మొత్తం 48 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి మద్దతుదారులతో ర్యాలీలు, ప్రదర్శనలు చేపట్టి రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. దీంతో ఆయా రిటర్నింగ్ అదికారుల కార్యాలయాల వద్ద సందడి నెలకొంది.

ఒంగోలు పార్లమెంట్‌కి 8 నామినేషన్లు

ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గానికి మంగళవారం 8 నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థి బొంత రంగారెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి నామినేషన్లను దాఖలు చేశారు. టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట గీతాలత వారి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి ధరణికోట లక్ష్మినారాయణ, స్వతంత్ర అభ్యర్థి రాయపాటి జగదీష్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇడిండియా అభ్యర్థి కోట సూర్యతేజ, సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థి పాశం వెంకటేశ్వర్లు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్‌కు అందజేశారు.

అసెంబ్లీలకు 40 నామినేషన్లు దాఖలు

జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాలకు 40 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారు. యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గానికి వైసిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, స్వతంత్ర అభ్యర్థి కొమ్ముల రవి, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి దూపాటి చంద్రబాబు నామినేషన్లు వేశారు. దర్శి అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులు కమ్మిశెట్టి మాలకొండయ్య, మంచా మీనా వారి నామినేషన్లు దాఖలు చేశారు. సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులు కోటి రవికుమార్, గట్టుపల్లి గోపాలరావు, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి చావాబత్తిన రాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ నామినేషన్లను దాఖలు చేశారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థి దాసరి సుందరం, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి బిశ్శా బ్రహ్మానాయుడు, బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి వెంకట స్వామి, స్వతంత్ర అ్యర్థులు మన్నం సుధీర్ కుమార్, పాలేటి అనిత, పాతపాటి శ్రీనివాసరావు, అలా నారాయణరావు నామినేషన్లు దాఖలు చేశారు. కొండపి అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థి విష్ణుం సుజాత, జియా భీంరావ్ భారత్ పార్టీ అభ్యర్థి కందిపాటి వెంకట కృష్ణారావు, టిడిపి అభ్యర్థులు డోలా రాజేశ్వరి, డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, స్వతంత్ర అభ్యర్థులు యనమది వెంకటేశ్వర్లు, తంగిరాల నాగరాజు నామినేషన్లను దాఖలు చేశారు. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులు ఏరువ నాగార్జున రెడ్డి, కొత్తపల్లి బ్రహ్మారెడ్డి, వైసిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, స్వతంత్ర అభ్యర్థులు కంది వెంకట నారాయణరెడ్డి, పఠాన్ సుభానీ, టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, స్వతంత్ర అభ్యర్థి భవనం వెంకటేశ్వర రెడ్డి నామినేషన్లను దాఖలు చేశారు. గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి వైసిపి అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి తమిదల కోటేశ్వర రెడ్డి వారి నామినేషన్లు వేశారు. కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, స్వతంత్ర అభ్యర్థి భోగినేని చెన్నకేశవులు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దమ్ము చిన్న వెంకటేశ్వర్లు, సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థి షేక్ నజీర్ బాషా, స్వతంత్ర అభ్యర్థి కస్మురి కుర్షీద్, వైసిపి అభ్యర్థి దద్దాల మంజు భార్గవి, స్వతంత్ర అభ్యర్థి తాతపూడి శామ్యూల్ విల్ఫ్రేడ్ వారి నామినేషన్లను దాఖలు చేశారు. బుధ, గురువారాలు నామినేషన్ల స్వీకరణకు ఆఖరు కావటంతో రెండు రోజులలో మరిన్ని నామినేషన్లు దాఖలయ్యే అవకాశాలు ఉన్నాయి.

బాపట్ల పార్లమెంట్‌కు నాలుగు నామినేషన్లు

బాపట్ల జిల్లా: బాపట్ల పార్లమెంట్ స్థానానికి మంగళవారం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. బాపట్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జేసుదాసు శీలం, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్,స్వతంత్ర అభ్యర్థులుగా కట్టా ఆనందబాబు,దేవరపల్లి పాపారావులు నామినేషన్ దాఖలు చేశారు.

బాపట్ల అసెంబ్లీకి 4 నామినేషన్లు..

సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని బాపట్ల అసెంబ్లీ అభ్యర్థులు మంగళవారం నాలుగు నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల అధికారి చామకూరి శ్రీధర్ తెలిపారు. వేగేశన నరేంద్ర వర్మ రాజు(తెలుగుదేశం పార్టీ) రెండు సెట్లు, రేగుల గడ్డ చంద్రశేఖర రావు (విముక్తి చింతల కక్షి పార్టీ), పఠాన్ మహబూబ్ ఖాన్ (ఇండియన్ కాంగ్రెస్ పార్టీ) అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు.

కార్యకర్తలను బెదిరిస్తే చూస్తూ ఊరుకోం

- టిడిపి ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు

మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వైసిపి నుంచి వచ్చిన వారిని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి పోలీసుల ద్వారా బెదిరిస్తున్నారని, కార్యకర్తలను బెదిరిస్తే చూస్తు ఊరుకోమని టిడిపి కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు హెచ్చరించారు. ఒంగోలు బాలాజి తిరుపతిరావు కళ్యాణ మండపంలో మంగళవారం వైసిపి నేతలు షేక్ బాచి, రావూరి బుజ్జి వారి కుటుంబ సభ్యులతో పాటు 100 మంది అనుచరులు టిడిపిలో చేరారు. అనంతరం జరిగిన సభకు టిడిపి నాయకులు కొమ్మూరి రవిచంద్ర అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ గత 10 ఏళ్ళుగా బాలినేని శ్రీనివాసరెడ్డి అరాచకాలు భరించలేక ఆ పార్టీ నేతలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. దీంతో ఆ పార్టీ నాయకులకు ఓడిపోతామనే భయం పట్టుకుందన్నారు. టిడిపి కార్యకర్తలు, వైసిపి నుంచి పార్టీలో చేరిన వారికి పోలీసుల ద్వారా ఫోన్లు చేయించి వేధిస్తున్నారన్నారు. ఇలాంటి తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని, రేపు ఉందనేది ఎమ్మెల్యే బాలినేని, ఆయన కుమారుడు ప్రణీత్ రెడ్డి గుర్తించుకోవాలన్నారు. ఆనాడు చేసిన పనులకు వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఒంగోలు నగర ప్రజలకు ప్రతి రోజు మంచినీళ్ళు ఇస్తామన్నారు. మిగిలిపోయిన డ్రైన్లు, రహదారులు పూర్తి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి టిడ్కో ఇళ్ళు ఇస్తామన్నారు. ఒంగోలు నగరంలో పలు పొలాలు, స్థలాలు కబ్జాకు గురయ్యాయని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులకు వాటిని తిరిగి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీలో చేరిన వారికి దామచర్ల జనార్ధనరావు కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, రాచగర్ల వెంకట్రావు, వై.శశికాంత్ భూషణ్, జి.రాజ్‌విమల్, దమ్మాలపాటి రమేష్, సుబ్బారావు గుప్తా, కార్పొరేటర్ దాచర్ల వెంకట రమణయ్య, షేక్ బాచి, రావూరి బుజ్జి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు దామచర్ల నామినేషన్

టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు బుధవారం నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశారు. ఒంగోలు మినీ స్టేడియం నుంచి చర్చి సెంటర్‌లోని ఒంగోలు ఆర్డీవో కార్యాలయం వరకు భారీ పాదయాత్ర చేపట్టనున్నారు. ఉదయం 11 గంటలకు నామినేషన్ వేయనున్నారు.

అక్రమ అడ్మిషన్లను అడ్డుకోవాలి

ఆర్‌ఐఓకు ఎస్‌ఎఫ్‌ఐ నేతల వినతి

ఆర్‌ఐఓకు అర్జీ ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

అకాడమీలు, కోచింగ్ సెంటర్ల పేరుతో జరుగుతున్న అక్రమ అడ్మిషన్లను అడ్డుకోవాలని, వాటిపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మంగళవారం ఆర్‌ఐఓ సైమన్ విక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో గత రెండేళ్ల కాలంలో వివిధ రకాల పేర్లతో అకాడమీలు, షార్ట్‌టర్మ్,లాంగ్ టర్మ్ కోచింగ్ సెంటర్లు ఎక్కువగా వెలిశాయని తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక క్లాసులు నిర్వహస్తామని ట్యూషన్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకొని దానిని అడ్డంగా పెట్టుకొని ఇంటర్ అడ్మిషన్లను ఏదో ఒక కాలేజీలో నమోదు చేసి అకాడమీల్లో చదువులు చెప్పించే కొత్త రకం వ్యవస్థ ఇంటర్మీడియట్‌లో ప్రారంభమైందన్నారు. ఇతర రాష్ట్రాల సిబ్బందితో క్లాసులు, ఎసీ క్లాస్‌రూంలు, క్లాసుకు 40మంది మాత్రమే , జెయియి మెయిన్స్, నీట్, ఐఐటిలో ప్రత్యేక క్లాసులు వంటి ఆకర్షణీయమైన మాటలు చెప్పి తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను ఆసరాగా చేసుకొని లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ రంగంపై జరుగుతున్న ఈ దాడిని అడ్డుకోవాలని, లేని ఎడల ఈ సంస్థలపై ప్రత్యక్ష కార్యచరణ చేపడతామని తెలిపారు. జిల్లా ఆర్‌ఐఓ సైమన్ విక్టర్ విద్యార్థి సంఘం నేతలతో మాట్లాడుతూ గుర్తింపు లేని విద్యాసంస్థలు అడ్మిషన్లు చేపడితే చర్యలు తప్పవని తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ముందస్తు అడ్మిషన్లు చేయడం చట్ట విరుద్ధం అన్నారు. బోర్డు అనుమతి లేకుండా అకాడమీలు, కోచింగ్ సెంటర్లు ఇంటర్మీడియట్ విద్యార్థులను చేర్చుకునే హక్కులేదన్నారు. ఈ అంశాలపై పరిశీలన చేస్తామని చెప్పారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, నగర కార్యదర్శి వీరాస్వామి ఉన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

వైసిపి ఒంగోలు అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి

మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి హామి ఇచ్చారు. మంగళవారం స్థానిక ఎంఎస్ పంక్షన్ హాలులో రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడారు. గత ఐదు పర్యాయాలు ఒంగోలు శాసనసభ్యునిగా తనను ఆదరించిన రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూడా ఇదేవిధమైన ప్రేమాభిమానం తనమీద, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చేవిరెడ్డి బాస్కర్‌రెడ్డి మీద చూపించాలని కోరారు. ఇంతకాలం తన దృష్టికి వచ్చిన ప్రతి ఉద్యోగి సమస్య పరిష్కరించానని, భవిష్యత్తులో కూడా ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. సమావేశంలో ఉద్యోగ సంఘం నాయకులు బండి శ్రీనివాసరావు, నగర మేయర్ గంగాడ సుజాత, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న , రిటైర్డ్ ఉద్యోగులు టి గోపాల్‌రెడ్డి, తోటపల్లి సోమశేఖర్, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.